APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత

## స్పందన కార్యక్రమంలో సీఎండీ అహ్మద్ నదీమ్

వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ కోరారు. సంస్థ పరిధిలోని ఐదు జిల్లాల వినియోగదారుల సమస్యల పరిష్కారంకోసం కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు ఆపరేషన్ సర్కిళ్ళ పరిదినుంచి వచ్చిన వినియోగదారుల సమస్యలు విని వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. వినియోగదారుల ఫిర్యాదులు విన్న ఆయన ఆయా జిల్లా అధికారులతో స్వయంగా తన సెల్ ఫోన్‌నుంచి మాట్లాడి వినియోగదారుల సమస్యలగురించి తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వస్తున్న వినియోగదారులకు ఇస్తున్న రసీదు నెంబరుతో వినియోగదారులు ఎక్కడినుంచయినా తమ ఫిర్యాదు స్థాయితెలుసుకునే విధంగా ఆన్‌లైన్‌లో ఏర్పాటుచేసినట్టు తెలిపారు. వినియోగదారులకు స్పందన కార్యక్రమంలో ఇచ్చిన రశీదు నెంబరు ఆధారంగా సంస్థ వెబ్‌సైట్‌ను సందర్శించి ఆ నెంబరును ఎంటర్‌చేస్తే వారి ఫిర్యాదు పరిష్కరించినదిలేనిది తెలిసిపోతుందని తెలిపారు. సంబంధిత సమస్యలపై అధికారులు తీసుకుంటున్న రోజువారి చర్యలు ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చని తెలిపారు.

సంస్థ పరిధిలోని వినియోగదారులు సమస్యల పరిష్కారానికి స్పందన కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. స్వయంగా కార్పొరేట్ కార్యాలయానికి వచ్చితనను కలవలేని వినియోగదారుల కోసం ఆన్‌లైన్ స్పందన విభాగాన్ని ప్రారంభించామని వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్‌లోనే తెలియజేయవచ్చని అన్నారు. స్పందన విభాగానికి ఈ ఏడాది జనవరి 1 నుంచి ఇప్పటివరకు 79 ఫిర్యాదులు రాగా వాటిలో 69 పరిష్కరించడం జరిగిందని 10 ఇంకా పరిష్కార స్థాయిలో ఉన్నాయని తెలిపారు.

### ఆన్‌లైన్ స్పందనకు విశేష స్పందన

వినియోగదారుల సౌలభ్యం కోసం ప్రారంభించిన ఆన్‌లైన్ స్పందనకు వినియోగదారులనుంచి విశేషమైన స్పందన వస్తోంది. ఆన్‌లైన్ స్పందన విభాగాన్ని వెబ్‌సైట్‌లో సీఎండీ గతనెల 25న ప్రారంభించారు. ఇప్పటివరకు 20 రోజుల్లో 61 ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో వచ్చాయి వాటిలో 43 అధికారులు పరిష్కరించారు. 18 సమస్యలను కార్పొరేట్ కార్యాలయం నుంచి ఆయావిభాగాలకు పరిష్కారం కోసం పంపించారు.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:14-06-10